కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

బెజ్జూర్, మే 23 : బెజ్జూర్ పీఏసీఎస్ మాజీ కార్యదర్శి, ఇప్పటి ఇన్‌చార్జి కార్యదర్శి అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలని బీజేపీ నాయకులు దిగంబర్, వసీంఖాన్, భిక్షపతి గురువారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సహకార సంఘంలో ఇప్పటి వరకు సుమారు రూ.3.84 కోట్లను కార్యదర్శి కాజేసినట్లు తెలిపారు. పెద్ద మొత్తంలో రైతుల సొమ్మును కాజేసిన కార్యదర్శిపై వెంటనే విచారణ చేసి అతనిపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నా రు. వారి వెంట బీజేపీ నాయకులున్నారు.

ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

కాసిపేట, మే 23 : కాసిపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్ల కోసం ఈ నెల 25వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అందె నాగమల్లయ్య తెలిపారు. ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాల కోసం tsmodelschools.com వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్‌లో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ గ్రూపులలో 40 చొప్పున సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వివరాలకు సెల్ నంబర్ 9550932264లో సంప్రదించాలని సూచించారు.

చెరువు కబ్జాపై వినతి

లక్షెట్టిపేట,మే 23 : మండలంలోని వెంకట్రావుపేటలో చెరువును కొంత మంది కబ్జా చేస్తున్నారని దాన్ని ఆపాలని కోరుతూ మత్స్యకారుల సంఘంతో పాటు గ్రామస్తులు గురువారం తహసీల్దార్ రాఘవేంద్రరావుకు వినతిపత్రం అందజేశారు. చెరువుల్లో మట్టిని జేసీబీలతో తవ్వుతున్నారని, ఆ గుంతలతో మత్స్యకారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఇండ్ల రమేశ్, ప్రధానకార్యదర్శి అశోక్ కుమార్, గ్రామస్తులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

కౌటాల, మే 23 : విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా నేడు సిర్పూర్, కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూర్ మండలాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు కౌటాల సబ్ డివిజన్ ఏడీఈ రాజేశ్వర్ గురువారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.

NT-327722-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కంపోస్ట్ ఎరువుతో ఆదాయం తేవాలి

- రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ సైఫ్‌ఉల్లాఖాన్ (ఐఆర్‌ఎస్)

జైపూర్‌లో కంపోస్టు షెడ్డులో ఎరువు తయారీ విధానాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

జైపూర్, మే 23: గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్ల ద్వారా తయారు చేసే కంపోస్ట్ ఎరువుతో గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూర్చాలని రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ సైఫ్‌ఉల్లాఖాన్ (ఐఆర్‌ఎస్) అన్నారు. గురువారం జైపూర్ మండలకేంద్రంలోని సెగ్రిగేషన్ షెడ్‌ను అధికారులతో కలిసి సందర్శించారు. కంపోస్ట్ పిట్‌లో కంపోస్ట్ ఎరువును తయారీ విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. కంపోస్ట్ ఎరువు తయారు ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని తెలిపారు. కంపోస్ట్ ఎరువును నర్సరీలు, పల్లె ప్రకృతి వనంలోని మొక్కలకు వినియోగించి, గ్రామపంచాయతీలకు ఆదాయం సమకూర్చాలని తెలిపారు. ఆ దిశగా అధికారులు ఆలోచన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, డీఆర్డీవో కిషన్, ఎంపీడీవో సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

భీమారం : ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న సైఫ్ ఉల్లాఖాన్

మొక్కలను సిద్ధం చేయాలి

భీమారం, మే 23 జూన్ వరకు నాణ్యమైన మొక్కలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఈజీఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిశీలకులు సైఫ్ ఉల్లాఖాన్, మురళి సూచించారు. భీమారం మండలంలోని ఉపాధి హామీలో భాగంగా కొత్త చెరువు పూడిక తీత, పూడికతీత మట్టిని పంట పొలాల్లో వేసుకునేందుకు ఇచ్చిన దరఖాస్తులను వారు గురువారం పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చెరువులో తీసిన మట్టిని పొలాలకు ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు. గ్రామాలను శుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో కిషన్, అడిషనల్ డీఆర్డీవో దత్తారామ్, డీపీవో వెంకటేశ్వర్, డీఎల్పీవో ధర్మారాణి, ఎంపీడీవో రాధ రాథోడ్, ఏపీవో జీనత్ తదిరులున్నారు.

వడ్లు కొంటాం..ఆందోళన చెందవద్దు

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్

నస్పూర్, మే 23 : జిల్లాలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల మేరకు ఆఖరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 286 కొనుగోలు కేంద్రాలద్వారా 16308 మంది రైతుల నుంచి 1,08,782 మెట్రిక్ టన్నుల ధాన్యం కొని రూ.132.03 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.

జాప్యం చేయొద్దు

పెంచికల్ పేట్, మే 23 : ధాన్యం కొనుగోళ్ల అలసత్వం చేయద్దని పెంచికల్‌పేట్ తహసీల్దార్ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. వెంట వెంటనే ధాన్యాన్ని కొనాలని, రైతులకు ఇబ్బంది కలిగించవద్దని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట ఆర్ఐ గోపాల్, ఏఈవో లావణ్య, ఐకేపీ ఏపీఎం కోనయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

ఆసిఫాబాద్ టౌన్,మే 23 : మండలంలోని అప్పపల్లి గ్రామానికి వెళ్లే దారిలో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీపీ అరిగేలా మల్లికార్జున్ యాదవ్ అన్నారు. గురువారం వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేసి అప్పపల్లి, ఆర్ఆర్ కాలనీ వాసులకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఆయన వెంట నాయకులు పెంటయ్య, మాజీ సర్పంచ్ బాపు రావు, నాయకులు గంగన్న తదితరులున్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు త్వరగా పూర్తి చేయాలి

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్

- మంచిర్యాల అదనపు కలెక్టర్ రాహుల్

రామకృష్ణాపూర్, మే 23: అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులను విద్యా సంవత్సరం పాఠశాల ప్రారంభం నాటికి పూర్తి చేయాలని మంచిర్యాల అదనపు కలెక్టర్ రాహుల్ అధికారులను ఆదేశించారు. గురువారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ఏఈ అచ్యుత్, తదితరులు ఉన్నారు.

నర్సరీల నిర్వహణపై నిర్లక్ష్యం వద్దు

ఖర్జీలో నర్సరీని పరిశీలిస్తున్న డీఎల్పీవో సురేశ్‌బాబు

దహెగాం, మే 23: హరితహారం నర్సరీల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని డీఎల్పీవో సురేశ్‌బాబు ఆదేశించారు. గురువారం మండలంలోని గిరివెల్లి, ఖర్జీ గ్రామాల్లోని హరితహారం నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, శ్మశాన వాటికలు, డంప్ యార్డులను పరిశీలించారు. నర్సరీలు, పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలను సంరక్షించాలన్నారు. చెత్తను డంప్ యార్డులకు తరలించాలన్నారు. పల్లెప్రగతి కార్యక్రమం కింద చేపట్టిన పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులో ట్రెంచ్ ఏర్పాటు


ట్రెంచ్‌ను ఏర్పాటు చేసిన అధికారులు

భీమారం, మే 23 : అటవీ, రెవెన్యూ బార్డర్‌లో ప్రొటెక్షన్ ట్రెంచ్‌లను అటవీశాఖ అధికారులు పూర్తి చేశారు. అంకుషాపూర్ శివారు ప్రాంతంలో 140 సర్వే నంబర్‌లో రిజర్వ్ ఫారెస్ట్ ఉండగా అది అక్రమణకు గురైంది. దీంతో అటవీశాఖ అధికారులు జేసీబీ సహాయంతో మంగళ వారం చేపట్టిన ట్రెంచ్ పనులు గురువారం పూర్తయ్యాయి. అటవీశాఖ భూమిని రక్షించేందుకే ఉన్నత అధికారుల అదేశాల మేరకు ట్రెంచ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు మంచిర్యాల రేంజర్ రత్నాకర్‌రావు తెలిపారు.

నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి

పాపన్‌పేటలో అవగాహన కల్పిస్తున్న ఏఈవో మీన

కౌటాల, మే 23 : రైతులు నకిలీ పత్తి విత్తనాలు వాడకూడదని ఏఈవో మీన సూచించారు. గురువారం మండలంలోని పాపన్‌పేటలో రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించారు. ప్రతి రైతూ ప్రభుత్వం ఆమోదించిన విత్తనాలు, ఎరువుల దుకాణాల్లోనే విత్తనాలు కొనాలన్నారు. తప్పకుండా రసీదు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు వాడడంతో పంట దిగుబడి తగ్గడం, భూసారం దెబ్బతినడం తదితర నష్టాలు ఉంటాయని తెలిపారు. రైతులు ప్రభుత్వం ఆమోదించిన పత్తి విత్తనాలను మాత్రమే వాడాలని సూచించారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే వెంటనే సమాచారం అందించాలని రైతులకు తెలిపారు..

నకిలీ విత్తనాలు విక్రయదారులపై చర్యలు : సీఐ రాంబాబు

పెంచికల్ పేట్, మే 23 దళారులు, దుకాణాదారులు నకిలీ పత్తి విత్తనాలు సరఫరా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని కాగజ్‌నగర్ రూరల్ సీఐ అల్లం రాంబాబు హెచ్చరించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలనే కొనాలని, అగ్‌మార్క్ చూసి కొనాలని రైతులకు సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారి వివరాలను తెలుపాలని కోరారు.

ట్రాక్టర్- బైక్ ఢీ

- ఇద్దరి మృతి

కాసిపేట, మే 23 : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన కాసిపేట మండలం దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ కుర్రేఘడ్ శివారులో బుధవారం రాత్రి జరిగింది. దేవాపూర్ హెడ్ కానిస్టేబుల్ పున్నం చందు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ పున్నం చందు తెలిపిన వివరాల ప్రకారం.. కుర్రేఘడ్ వెంకటాపూర్‌కు చెందిన పెంద్రం చిలుకు(55)తో పాటు అతనికి వరుసకు తమ్ముడైన కోట్నాక గణేశ్(24) ఇద్దరు కలిసి కొండాపూర్ యాప నుంచి వెంకటాపూర్‌కు బైక్‌పై వస్తుండగా మార్గ మధ్యలోని వెంకటాపూర్ గ్రామ శివారులోని డంప్ యార్డ్ దగ్గరలో అటు వైపుగా వెంకటాపూర్ నుంచి మల్కేపల్లి వైపు వస్తున్న ట్రాక్టర్ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న వారికి తీవ్రగాయాలతో పెంద్రం చిలుకు అక్కడికక్కడే మృతి చెందగా కోట్నాక గణేశ్ పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ట్రాక్టర్ డ్రైవర్ జుగ్నాక యశ్వంత్ అతి వేగంగా అజాగ్రత్తగా ట్రాక్టర్ నడుపుకుంటూ వచ్చి ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని వివరించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

బొలెరో-బైక్ ఢీ

- ఒకరి మృతి

వాంకిడి, మే 23 : వాంకిడి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఖమాన గ్రామ శివారులో బుధవారం రాత్రి 11 గంటలకు బొలెరో వాహనం బైక్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. వాంకిడి ఎస్ఐ సాగర్ తెలిపిన వివరాల ప్రకారం. కాగజ్‌నగర్ మండలం లైన్‌గూడకు చెందిన సీడాం భీంరావు, అతని తల్లి సీడాం రుకుంబాయితో కలిసి బుధవారం ఉదయం మండలంలోని బండకాస గ్రామంలోని ఆలయంలో పూజలు చేసేందుకు వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ఈ క్రమంలో ఖామన గ్రామ సమీపంలో రాంగ్ రూట్‌లో ఎదురుగా వస్తున్న బొలెరో వాహ నం బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న సీడాం రుకుంబాయికి తీవ్ర గాయాలవడంతో ఆసిఫాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాగర్ తెలిపారు.

కేబుల్ ఆపరేటర్ కుటుంబానికి సాయం

శ్రీరాంపూర్, మే 23 : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కేబుల్ టీవీ ఆపరేటర్ భాస్కరి వెంకటేశం కుటుంబానికి గురువారం నస్పూర్, శ్రీరాంపూర్ ఏరియా కేబుల్ టీవీ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. మృతి చెందిన ఆపరేటర్ భాస్కరి వెంకటేశం కుటుంబ సభ్యులు రాజ్యలక్ష్మి, దీపిక, అక్షయకు కేబుల్ టీవీ అసోసియేషన్ ద్వారా ఆపరేటర్ల నుంచి సేకరించిన రూ.21,250 ఆపరేటర్లు గాండ్ల సత్యం, పంబాల తిరుపతి, రాజేశం అందించారు. ఆపరేటర్, సిటీకేబుల్ కెమెరామెన్‌గా, సామాజిక కార్యకర్తగా సేవలందించారని కొనియాడారు.

మహిళల భద్రతే షీటీం లక్ష్యం

సీసీసీ నస్పూర్, మే 23: మహిళల భద్రతే షీటీం లక్ష్యమని మంచిర్యాల షీటీం సభ్యులు తెలిపారు. గురువారం సీసీసీ నస్పూర్‌లోని కేజీఏ డిఫెన్స్ అకాడమీలో విద్యార్థులకు షీటీమ్స్‌పై అవగాహన కల్పించారు. మహిళలు, విద్యార్థినులకు ఏదైనా సమస్య పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. టెన్త్, ఇంటర్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులు క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు తీరని విషాదాన్ని కలిగిస్తున్నారని తెలిపారు. అలా చేయవద్దని మళ్లీ పరీక్షలు రాసి పాస్ కావచ్చన్నారు. సైబర్ నేరాలకు గురైన బాధితులు వెంటనే హెల్ప్‌లైన్ నంబర్ 1930కి సమాచారం అందించాలని కోరారు. ఆకతాయిల వేధింపులకు గురయ్యే మహిళలు, బాలికలు రామగుండం షీటీం సెల్ నంబర్ 6303923700లో సంప్రదించాలని, లేదా 100కు డయల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీటీం కానిస్టేబుళ్లు సతీశ్, జ్యోతి, అకాడమీ కోచ్‌లు కుమార్, దేవేందర్, వ్యాసాల రమేశ్, వంశీ, విప్లవ్, తదితరులున్నారు.

ఉపాధి కూలీలకు అంబలి పంపిణీ

కాసిపేట, మే 23 : కాసిపేట మండలంలోని ముత్యంపల్లి పంచాయతీలోని గుండ్లపాడ్, దుబ్బగూడెంలో గురువారం ఉపాధి హామీ కూలీలకు ఆదివాసీ సేన వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం శంకర్ ఆధ్వర్యంలో రాగి అంబలి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పే స్లిప్పులు అందజేయాలి

తిర్యాణి,మే 23 :ఉపాధి హామీ పథకం ద్వారా పని చేసిన కూలీలకు పేస్లిప్పులు అందజేయాలని తుడుందెబ్బ మండలాధ్యక్షుడు తోడసం భాస్కర్, డివిజనల్ అధ్యక్షుడు గెడం సుభాష్ అధికారులను కోరారు. మండలకేంద్రంలోని కుమ్రంభీం చౌరస్తాలో ఈ సందరర్భంగా గురువారం వారు మాట్లాడారు. ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా నిర్వహించడం లేదని ఆరోపించారు. ఉపాధి హామీ కూలీలకు పే స్లిప్పులు ఇవ్వకపోవడం వల్ల వారి రోజువారీ వేతనం ఎంత వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. గడ్డపార డబ్బులు,వాటర్ బిల్లు, ప్రయాణ చార్జీల వంటివి ఇవ్వకపోవడం దారుణమన్నారు. గతంలో ప్రతి వారం డబ్బులు రావడం లేదన్నారు. దూర ప్రాంతంలోని పని స్థలాలకు వాహనసదుపాయాన్ని కల్పించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

మరమ్మతులు చేయాలి

రెబ్బెన,మే 23 : రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరమైన మరమ్మతులు చేయాలని కోరుతూ గురువారం జడ్పీటీసీ సంతోష్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేకు వినతిపత్రం అందజెశారు. ఫ్లోరింగ్ పూర్తిగా పగిలిపోయిందని తెలిపారు.

రికార్డులు పూర్తి చేయాలి

లింగాపూర్, మే 23: ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనుల వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని ఎంపీడీవో పరమేశ్వర రావు ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. లింగాపూర్‌లో ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఉపాధి సిబ్బంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 4న సామాజిక తనిఖీ ప్రజావేదికలో పూర్తి వివరాలు అందించాలన్నారు. అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

బాధితులకు సఖీ కేంద్రం ద్వారా సేవలు

ఆసిఫాబాద్ టౌన్, మే 23: జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సఖీ కేంద్రం ద్వారా నిరాశ్రయ మహిళలు, లైంగిక వేధింపుల బాధితులకు వైద్య, న్యాయ సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ తెలిపారు. సోషల్ యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ వారి నిర్వహణ బాధ్యతలతో జిల్లా కేంద్రంలో పని చేస్తున్న సఖీ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. మాతా, శిశు సంరక్షణ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 5 సంవత్సరాల నుంచి సఖీ కేంద్రంలో అందిస్తున్న సేవలను పరిశీలించేందుకు ఐదుగురు సభ్యులతో కమిటీ నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సఖీ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వేను పూర్తి చేయాలి

ఆసిఫాబాద్ టౌన్,మే 23:ప్రతి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపడుతున్న కుటుంబ సర్వేను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి సంక్షేమ శాఖ రాష్ట్ర సంచాలకులు వాకాటి కరుణ, కాంతి వెస్లీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంక్షేమ శాఖ జిల్లాల అధికారులతో కుటుంబ సర్వేపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలోని కుటుంబాల సర్వే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, పిల్లలు, బాలింతలు, వృద్ధులు, మహిళల సంఖ్యపై నివేదికను రూపొందించనున్నట్లు అధికారి భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ ప్రాజెక్టు అధికారులు, సూపర్ వైజర్లు, పోషన్ అభియాన్ సమన్వయ కర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్

కార్యకర్త కుటుంబానికి చెక్కు అందిస్తున్న నాయకులు

కాసిపేట, మే 23 : కార్యకర్తలు, వారి కుటుంబాలకు బీఆర్‌ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్ పేర్కొన్నారు. గురువారం కాసిపేట మండలంలోని సోమగూడెం(కే) తండాకు చెందిన బోడ శంకర్ బీఆర్‌ఎస్ కార్యకర్త ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బీఆర్‌ఎస్ సభ్యత్వంతో ఇన్సూరెన్స్ కింద రూ.2 లక్షలు మంజూరు కాగా బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు చెక్కును బోడ శంకర్ భార్య బోడ శారదకు జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు చింతల భీమయ్య, బానోత్ రాజేశ్, మదన్‌లాల్ శ్రీను, గోపాల్, రాజు పాల్గొన్నారు.

ఘనంగా బుద్ధ పౌర్ణమి


సిర్పూర్(టీ) : వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోనప్ప, రావి శ్రీనివాస్

సిర్పూర్(టీ), మే 23 : మండలకేంద్రంలోని నాగమ్మ చెరువులోని బుద్ధ విగ్రహం, అంబేద్కర్ భవన్‌లో గురువారం బుద్ధ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుద్ధ పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలోని నాగమ్మ చెరువులోని బుద్ధ విగ్రహం వద్ద సిర్పూర్(టీ) మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, కాంగ్రెస్ నాయకులు రావి శ్రీనివాస్, బౌద్ధ భిక్షువులు, అంబేద్కర్ వాదులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ భవన్ వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు నగరాడే రాజు, దుర్గం విక్రం, స్థానిక నాయకులు చౌదరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

జైనూర్‌లో

జైనూర్ మే 23 : జైనూర్ మండల కేంద్రంతో పాటు కొండిబాగూడ, జంగావ్, పవర్‌గూడ తదితర గ్రామాల్లో గౌతమ బుద్ధుడి 2568వ జయంతి వేడుకలను నిర్వహించారు. అంబేద్కర్ సంఘం నాయకులు కాంబ్లె అశోక్ డా. బీఆర్ అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు సత్యవాన్ కాంబ్లె, కిరణ్ భుతాలే, సిద్ధార్థ సోన్‌కాంబ్లె, బాబాసాహెబ్ కాంబ్లె తదితరులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేట,మే 23 : పట్టణ మున్సిపాలిటీలోని ఇటిక్యాలలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బుద్ధుడి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ఉపాధ్యక్షుడు బైరం లింగన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేశ్, ఉపాధ్యక్షుడు మొగిళి, కిరణ్, సాగర్, ఉదయ్, రాజశేఖర్, రాజేశ్, మహేశ్, రాజ్ కుమార్, సిద్ధు తదితరులు ఉన్నారు.

తిమ్మాపూర్‌లో నీళ్ల కోసం నిరసన నిజమే

ఖాళీ బకెట్లు, బిందెలతో రోడ్డుపైకి వచ్చింది కాలనీ వాసులే

జన్నారం, మే 23 : తిమ్మాపూర్‌లోని దళిత కాలనీకి తాగునీరు సరఫరా చేయాలని బుధవారం మహిళలు ఆందోళనకు దిగింది నిజమే. అందులో ఎలాంటి అవాస్తవికతను 'నమస్తే తెలంగాణ ' ప్రచురించలేదు. ఖాళీ బకెట్లు, బిందెలతో నిరసన తెలిపిన ఫొటోలు కండ్ల ముందు కనిపిస్తుంటే అలాంటిది ఏమీ లేదని ఎస్సీ కాలనీలో ఒక జాడి రవి ఇంటి దగ్గరే లీకేజీ సమస్య ఉందంటూ అధికారులు చెబుతున్నారు. తిమ్మాపూర్ ఎస్సీ కాలనీ వాసులు రోడ్డుపైకి వచ్చి నీళ్ల కోసం నిరసన తెలిపి, వారు చెప్పిన విషయాలనే ప్రచురించాం. దీనిపై స్పందించిన మిషన్ భగీరథ అధికారులు మాత్రం 1509 జనాభా కలిగి ఉన్న తిమ్మాపూర్‌లో 378 ఆవాసాలకు ప్రతి రోజు నీళ్లు ఇస్తున్నట్లు చెప్తున్నారు. రెండు సింగిల్ ఫేజ్ మోటర్లు, రెండు బావులు, 23 చేతిపంపులు వర్కింగ్ కండిషన్‌లో ఉన్నాయంటున్నారు. ఎస్సీ కాలనీలో జాడి రవి ఇంటి దగ్గర సీసీ రోడ్ కింద పైప్‌లైన్ లీకేజీ సమస్య ఉన్నట్లు, దాన్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు నమస్తే తెలంగాణ కథనం ప్రచురించాలంటూ పేర్కొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

తాండూర్, మే 23 : రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి దాగాం రాజారాం డిమాండ్ చేశారు. మండలంలోని గోపాల్ నగర్‌లో వరిధాన్య కల్లాలను గురువారం సీపీఎం పార్టీ, రైతు సంఘం నాయకులు పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని, ఇచ్చిన హామీ మేరకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కారు రైతుల బోనస్ చెల్లించకపోతే రైతు సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్ ఆఫీసుల వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు వేల్పుల శంకర్, దుర్గం నానయ్య, బొల్లం రాజేశం పాల్గొన్నారు.

కుల జన గణన చేపట్టాలి

భీమారం, మే 23 : కుల జన గణన చేపడుతామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని మంచిర్యాల ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు ఒడ్డెపల్లి మనోహర్ మండిపడ్డారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో సైతం ప్రకటించారని తెలిపారు. కుల జన గణన చేయకుండానే జూన్ చివరి వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమైందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కుల జన గణన వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల మల్లేశ్ నాయకులు గుడిమల్ల వెంకటేశ్వర్లు, వీరగోని రమేశ్ గౌడ్, చిర్ర వంశీ తదితరులున్నారు.

రైల్వే ఏడీఈకి వినతి

తాండూర్, మే 23 : తాండూర్ మండలంలో ప్రజలకు నిత్యం ఇబ్బందులకు గురి చేస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జిల సమస్యలకు వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎంపీటీసీ సిరంగి శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా దక్షిణ మధ్య రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్‌ను కోరారు. గురువారం వారు తాండూర్ నాయకులతో కలిసి బెల్లంపల్లిలో రైల్వే ఏడీఈని కలిసి సమస్యలు వివరించి వినతి పత్రం అందించారు. దీనిపై నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. వారి వెంట నాయకులు నల్లాలమహేశ్, తదితరులున్నారు.

నిబంధనలు పాటించేలా చూడాలి

మంచిర్యాల ఏసీసీ/నస్పూర్ మే 23: అగ్నిమాపక నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి ప్రైవేట్ ఐటీఐ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం అగ్నిమాపక అధికారి దేవేందర్‌కు (టీవీయూఎస్, జేవీఎస్. ఏఐఎస్ఎఫ్) ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పలు ఐటీఐ కళాశాలల్లో కనీసం ఫైర్ యంత్రాలు లేవని తెలిపారు. ఫీజులపై తీసుకోవడంపై ఉన్న దృష్టి విద్యార్థుల రక్షణపై లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీవీయూఎస్ చిప్పకుర్తి శ్రీనివాస్, జేవీఎస్ చేరాల వంశీ, ఏఐఎస్ఎఫ్ బచ్చల్లి అభిరామ్, టీవీయూవీ అవునూరి ప్రసాద్, జేవీఎస్ సాయికిరణ్, పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ పీఎంపీలపై దాడులు ఆపాలి

- రాష్ట్ర ప్రధానకార్యదర్శి గాదాసు శంకరయ్య

లక్షెట్టిపేట, మే23 : రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌ఎంపీ, పీఎంపీలపై టీఎస్ఎంసీ, ఎన్ఎంసీ అధికారులు చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని తెలంగాణ రాష్ట్ర అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధానకార్యదర్శి గాదాసు శంకరయ్య డిమాండ్ చేశారు. లక్షెట్టిపేటలోని ఆర్‌ఎంపీ, పీఎంపీల కార్యాలయంలో ఆయన గురువారం మండలంలోని ఆర్‌ఎంపీలతో సమావేశమయ్యారు. ప్రస్తుతం మండలంలో జరుగుతున్న దాడులపై తీవ్రంగా ఖండించారు. దివంగత సీఎం వైఎస్సార్ రాష్ట్రంలోని ఆర్‌ఎంపీ పీఎంపీలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన అనంతరం గుర్తింపు సర్టిఫికెట్లను ఇచ్చే సమయంలో అకాల మరణం చెందడంతో సర్టిఫికెట్లు అందలేక పోయాయని తెలిపారు. ఆ తర్వాత కూడా రాలేదని, ఈ సమస్యపై సీఎం రేవంత్‌రెడ్డికి విన్నవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మంతెన రమేశ్, ప్రధానకార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రాజలింగు, గౌరవ అధ్యక్షుడు రాంచందర్, మహేందర్‌తో పాటు మండలంలోని ఆర్‌ఎంపీలు, పీఎంపీలు పాల్గొన్నారు.

దాడులు చేస్తే సహించేది లేదు: గొమసె

దండేపల్లి, మే 23: బీజేపీ నాయకులపై అకారణంగా కాంగ్రెస్ నాయకులు దాడి చేస్తే సహించేది లేదని పెద్దపల్లి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గొమసె శ్రీనివాస్ హెచ్చరించారు. ఇటీవల కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడ్డ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అక్కల దివ్యను స్థానిక నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. అధికార బలంతో గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు దాడులకు చేయడం మానుకోవాలన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

జన్నారం, మే 23 : మండలంలోని కవ్వాల్ గ్రామంలో అంజద్ ఖాన్ స్మారకార్థం అతని కుటుంబ సభ్యుడు అక్రముల్లాఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను గురువారం కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్ ప్రారంభించారు. ఇందులో పది టీములు పాల్గొన్నాయి. విజేత జట్టుకు రూ.10వేలు, ద్వితీయ విజేతకు రూ.5 వేల నగదును అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలీరాం, షాకీర్, మల్లేశ్ గౌడ్, మహేశ్, రవిగౌడ్, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆర్జిత సెలవులు మంజూరు చేయాలి

ఆసిఫాబాద్ టౌన్,మే 23 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పీవో, ఏపీవో, ఓపీవో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు 5 ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా విద్యాధికారి అశోక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. వేసవి సెలవుల్లో అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు చెందిన సిబ్బందికి 24 రోజులు ఆర్జిత సెలవులు మంజూరు చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగంటి భిక్షపతి, నాయకులు పత్తిపాక శ్రావణ్ కుమార్, కొయ్యడ శ్రీనివాస్, ఉప్రె వినేశ్, పీ సాంబశివరావు పాల్గొన్నారు.